మోసపూరిత కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

సుల్తానాబాద్, జనవరి 30 : మోసపూరితపు ప్రకటనలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని కరీంనగర్ మాజీ మేయర్, సివిల్ సప్లయిస్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ అన్నారు. పార్టీ పిలుపు మేరకు ఆరుగ్యారంటీలు, 420 హామీలను అమలు చేయాలని గురువారం పట్టణంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రవీందర్ సింగ్ మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజాయుద్ధనౌక గద్దర్‌పై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదన్నారు. తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ప్రజలను చైతన్యవంతులను చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపెల్లి గుణపతి, ఏఎంసీ మాజీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సూరశ్యాం, కూకట్ల గోపి, అనుమాల బాపురావు, తిప్పారపు దయాకర్, రెవెల్లి తిరుపతి, గొట్టం మహేశ్, తోట వెంకటేశ్, సాజిద్, గాజుల హరీశ్, వాహిద్ పాల్గొన్నారు.

కమాన్‌పూర్ : నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం : నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

కమాన్‌పూర్, జనవరి 30 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరిపై మండల కేంద్రంలో నిరసన తెలిపారు. స్థానిక బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ శంకర్ మాట్లాడారు. పూటకో మాట మారుస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వై మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్‌గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, నాయకులు ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, కొట్టె భూమయ్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మాజీ సర్పంచులు కొండా వెంకటేశ్, ఆకుల గట్టయ్య, నాయకులు నీలం శ్రీనివాస్, రాచకొండ రవి, పొల్దాసరి సాయికుమార్, కొయ్యడ రవి, పులిపాక రాయమలింగు, జాబు సతీశ్, దండె కిషన్, సుధాకర్, కొయ్యడ కుమార్ యాదవ్, సుధాకర్, ఎలబోయిన రామ్మూర్తి, తోట రాజ్‌కుమార్, సాన సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీల అమలులో విఫలమైందని బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం నాయకుడు కాటం సాగర్ విమర్శించారు. అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో నెరవేర్చలేదని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న ప్రతిపక్షాల గొంతునొక్కేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు.

గాంధీ విగ్రహానికి వినతి

ధర్మారం, జనవరి 30: ఇచ్చిన హామీల అమలును విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి రావాలని కోరుతూ ధర్మారంలో మహాత్మా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పూస్కూరి జితేందర్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, నాయకులు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, పాకాల రాజన్న, పెంచాల రాజేశం, మిట్ట తిరుపతి, తుమ్మల రాంబాబు, చొప్పరి చంద్రయ్య, కూరపాటి శ్రీనివాస్, దేవి వంశీకృష్ణ, దేవి నళినీకాంత్, గుజ్జేటి కనకలక్ష్మి, భరత స్వామి, అజ్మీర మల్లేష్ నాయక్, పాక వెంకటేశం, ఐతే వెంకటస్వామి, ఆవుల శ్రీనివాస్, భూక్యా రాజు నాయక్, మిట్ట భరత్, బొడ్డు రామన్న, దేవి రాజారాం, కడారి లాలయ్య, రాచూరి రాజకుమార్, గంధం తిరుపతి పాల్గొన్నారు.

ప్రజలు లేని అభిప్రాయ సేకరణను రద్దు చేయాలి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, జనవరి 30: 2400మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్లాంటు ఏర్పాటుకు మంగళవారం ఎన్టీపీసీలో ప్రజలు లేకుండా జరిపిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రద్దు చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. ప్రజాభిప్రాయ సేకరణకు నిరసనగా అఖిల పక్షం ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో జేఏసీ ఏర్పాటులో కోరుకంటి చందర్ మాట్లాడారు. ప్రభావిత ప్రజలు లేకుండా చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేసి ప్రభావిత గ్రామాల డివిజన్ ప్రజల సమక్షంలో మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలన్నారు. ఇప్పటికి రామగుండం ప్రాంతంలో వెలువడుతున్న కాలుష్యంతో ప్రజల ప్రాణాలు పోతున్నాయని, ఈ నూతన విద్యుత్ ప్లాంటు ఏర్పాటు తప్పనిసరి అయితే సోలార్ ద్వారా నిర్మాణం చేపట్టాలన్నారు.జేఏసీలో బీఆర్ఎస్ నుంచి కోరుకంటి చందర్, బల్మూరి అమరేందర్‌రావు (బీజేపీ), ఈ నరేశ్(సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ), ఇరికిల్ల శంకరయ్య (బీఎస్పీ), దామోదర్‌రెడ్డి(టీడీపీ), జేవీ రాజు(న్యూ ఇండియా పార్టీ), జూపాక శ్రీనివాస్(సీపీఐఎంఎల్ మాస్‌లైన్), నాయకులు తోకల రమేశ్, ఉమా మహేశ్వర్‌రావు, మేకల శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, నాయకులు నారాదాయణదాసు మారుతి, శంకర్‌గౌడ్ ఉన్నారు.

కృత్రిమ మేధపై విద్యార్థులకు అవగాహన

రామగిరి, జనవరి 30: కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానంపై జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రీయల్ ఇంజినీరింగ్ హైదరాబాద్ చాప్టర్ 68వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక జేఎన్‌టీయూ కళాశాలలో చాప్టర్ చైర్మన్ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఎన్టీపీసీ నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీ భార్గవ్ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కృత్రిమ మేధను ఎందుకు వాడాలి? ఏఐ వల్ల కలిగే లాభాలు? తదితర అంశాలను వివరించారు. ఏఐ కేవలం ఇంజినీరింగ్ విభాగానికే కాకుండా అన్ని రంగాల్లో ఉపయోగం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఐఐఐఈ సెక్రెటరీ చంద్రశేఖర్, సింగరేణి ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు, ఆర్జీ-2 జీఎం వెంకటయ్య, ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డితోపాటు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువులు కాపాడాలని మత్స్యకారుల వినతి

సుల్తానాబాద్‌రూరల్, జనవరి 30: చెరువులు ఆక్రమణకు గురి కాకుండా సంబంధిత అధికారులు కాపాడాలని మత్స్యకారులు కోరుతున్నారు. మండలంలోని కొదురుపాక గ్రామంలోని చెరువులు ఆక్రమణకు గురవుతున్నాయని సుల్తానాబాద్ ఇరిగేషన్ అధికారులకు గురువారం స్థానిక మత్స్యకారులు వినతి పత్రం అందజేశారు. దుంపల్ చెరువు, ఎల్లమ్మ చెరువు, పోశమ్మ కుంట, లోయ కుంట, దేవునికుంట, ఆక్రమణకు గురవుతున్నాయని పేర్కొన్నారు. దీనికి తోడు కొంత మంది చెరువులు, కుంటల్లో మోటర్లు ఏర్పాటు చేసుకుని నీటిని తోడేస్తున్నారని వివరించారు. దీంతో తాగునీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొనారు. అధికారులు స్పందించి చెరువులు, కుంటలను కాపాడాలని కోరారు. మోటర్లతో నీటిని తోడేయకుండా అడ్డుకోవాలని విన్నవించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మత్స్యకారుల సంఘం కొదురుపాక గ్రామశాఖ అధ్యక్షుడు మంచ కొమురయ్య, సభ్యులు రాజేందర్, సీహెచ్ రాకేశ్, సత్యనారాయణ, అనిల్, రమేశ్, శ్రీను, చంద్రయ్యలతో పాటు తదితరులు ఉన్నారు.

ఆక్రమణకు గురవుతున్న చెరువు

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు

పెద్దపల్లి, జనవరి30: ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ గురువారం సమావేశమయ్యారు. ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. వచ్చే నెల 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని తెలిపారు. 10 వరకు నామినేషన్ల స్వీకరణ, 11న స్క్రూటినీ, 13 లోపు ఉపసంహరణ, 27న పోలింగ్, మార్చి 3న ఫలితాలు ఉంటాయని వెల్లడించారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, వాల్ రైటింగ్స్, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవోలు గంగయ్య, సురేశ్, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత పై సమీక్ష

పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై అదనపు కలెక్టర్లు అరుణ శ్రీ, దాసరి వేణుతో కలిసి కలెక్టర్ అధికారులతో సమావేశమయ్యారు. పంచాయతీ, స్థానిక సంస్థ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపీటీసీ పరిధి తనిఖీ చేసుకోవాలని ఎంపీడీవోలకు సూచించారు. ఈనెల 29న అంతర్గాం ఎంపీడీవో అలీమొద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని కలెక్టర్, ఎంపీడీవోలు, ఇతర అధికారులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

ఎంపీడీవో కార్యాలయం సందర్శన

పెద్దపల్లి రూరల్, జనవరి 30: నూతన భవనంలో ఏర్పాటు చేసిన ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష సందర్శించారు. నూతన కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఆదేశించారు.

కార్పొరేషన్ నిధుల లెక్క పక్కాగా ఉండాలి

కోల్‌సిటీ, జనవరి 30: రామగుండం కార్పొరేషన్ నిధుల లెక్క పక్కాగా ఉండాలని, మార్చి చివరి నాటికి ఆస్తి పన్ను వసూళ్లు పూర్తి స్థాయిలో జరగాలని కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. రామగుండం కార్పొరేషన్ పనితీరుపై బల్దియా కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీతో కలిసి వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. టీయూఎఫ్ఐడీసీ నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తి పన్ను వసూలు, పట్టణ ప్రణాళిక విభాగం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అక్రమ నిర్మాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలనీ, అనుమతి లేకుండా ఎక్కడైనా నిర్మాణాలు జరిగితే వెంటనే తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన శాంతినగర్‌లోని సెంట్రల్ డ్రై రీసెర్చ్ సెంటర్, మేడిపల్లి డంప్ యార్డులను పరిశీలించారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, ఎస్ఈ శివానందం, ఈఈ రామన్ పాల్గొన్నారు

పరామర్శ

కాల్వశ్రీరాంపూర్, జనవరి30: చిన్నరాత్‌పల్లికి చెందిన జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్దనే ఉంటున్నాడు. బాధితుడిని జడ్పీ మాజీ చైర్మన్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు గురువారం పరామర్శించారు. పార్టీ పరంగా రాజశేఖర్ ఆదుకుంటామని ధైర్యం చెప్పారు.

ఆరుగురికి హెడ్ కానిస్టేబుళ్లుగా ప్రమోషన్

ఫైర్టిలైజర్‌సిటీ, జనవరి 30: రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలోని ఆరుగురు ఏఆర్ కానిస్టేబుళ్లకు హెడ్‌కానిస్టేబుల్‌గా ప్రమోషన్ లభించింది. రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ కమిషనరేట్‌లో వారికి స్టార్లు అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీపీ సుందర్‌రావు, ఆర్ఐ వామనమూర్తి, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, స్వామి ఉన్నారు.

ఓసీపీ-3ని సందర్శించిన డైరెక్టర్ ఆపరేషన్

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 30 : ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 ప్రాజెక్టును సంస్థ డైరెక్టర్ (ఈఅండ్ఎం),ఆపరేషన్స్ డీసత్యనారాయణ గురువారం సందర్శించారు. ఏరియా జీఎం బండి వెంకటయ్యతో కలిసి ప్రాజెక్టుకు చేరుకున్నారు. ప్రాజెక్టు అధికారి మధుసూదన్‌తో ప్రాజెక్టు స్థితిగతులు, ఉత్పత్తి, పని స్థలాలు, యంత్రాల పనితీరు, కార్మికుల సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. అనంతరం పని స్థలాల వద్దకు వెళ్లి పరిశీలించారు. వార్షిక లక్ష్య సాధనకు మరో 60 రోజుల గడువు ఉన్నందున రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకొని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. ఆయన వెంట ఏరియా ఇంజనీర్ నర్సింహారావు, పీఈ రాజాజీ ఉన్నారు.

కుష్టు వ్యాధి నివారణ పై ప్రతిజ్ఞ

పెద్దపల్లి, జనవరి30: పెద్దపల్లి కలెక్టరేట్ ఆవరణలో గురువారం స్వర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ దాసరి వేణు, జిల్లా అధికారులు పాల్గొని వ్యాధి నివారణ పై ప్రతిజ్ఞ చేశారు. ఈ నెల 30 నుంచి వచ్చే నెల 13వ వరకు ప్రతి గ్రామం, పాఠశాల, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు కేవీ సుధాకర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్, జనవరి 30 : కుష్టు, టీబీ, లెప్రసీ వ్యాధిపై ప్రజలకు వైద్య బృందం అవగాహన కల్పించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వ్యాధులపై అవగాహన కల్పించారు. వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వ్యాధి సంక్రమిస్తే భయపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ దవాఖానాలో మెరుగైన చికిత్సలు అందిస్తున్నామనీ, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు రుక్మిణి, ఉదయ్‌కుమార్, హెచ్ఇవో అనీసుద్దీన్, మేనేజర్ అలీమోద్దీన్, ఏఎన్ ఏంలు రమ, సరస్వతి, ఆశ వర్కర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

సుల్తానాబాద్ రూరల్, జనవరి 30: గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు రుక్మిణి ఆధ్వర్యంలో గురువారం జాతీయ కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధజపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మండల పరిధిలోని కళాశాలలు, హాస్టల్స్, అన్ని పాఠశాలల్లో గ్రామపంచాయతీలలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రుక్మిణి, డాక్టర్ ఉదయ్‌కుమార్, ఎంఎల్ హెచ్‌పీ డాక్టర్స్ , హెచ్ఎంలు, ఆరోగ్య శాఖ సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.

రామగుండం బల్దియాలో అమరవీరుల దినోత్సవం

కోల్‌సిటీ, జనవరి 30: స్వాతంత్ర్య అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. స్వాతంత్ర్య పోరాటంలో అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

కాల్వశ్రీరాంపూర్: శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్, జనవరి30: మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే విజయరమణారావు గురువారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తహసీల్దార్ భవన నిర్మాణానికి శంకుస్థాపన, కస్తూర్బా పాఠశాలలో అదనపు తరగతి గదులకు శంకుస్థాపన, మార్కెట్ యార్డులో నిర్మించిన షెడ్డును ప్రారంభించారు. ఎస్సారెస్పీ నీళ్లు ఇద్దూపూర్, పెద్దరాత్‌పల్లి చెరువుల్లోకి రాగా అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల రైతులు ఎమ్మెల్యేను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, ఏఎంసీ చైర్మన్లు, నాయకులు పాల్గొన్నారు.

ఊషన్నపల్లె ను జీపీ గా ఏర్పాటు చేయాలి

గంగారం పరిధిలోని ఊషన్నపల్లెను నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు ఎమ్మెల్యే విజయరమణారావుకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయనను సత్కరించారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

ఎలిగేడు,జనవరి 30: మండలంలోని రాములపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే విజయరమణారావు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పాముకాటుతో ఒకరి మృతి

కాల్వశ్రీరాంపూర్, జనవరి30: పాముకాటుకు గురై దవాఖనాలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని కిష్టంపేటలో జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన బండి మధునయ్య (60) గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పార్ట్‌టైం స్వీపర్ గా పని చేస్తున్నాడు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాయంత్రం జాతీయ జెండాను దించి స్టోర్ రూమ్‌లో పెడుతుండగా ఓ విషపురుగు కుట్టింది. మధునయ్య ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపాడు. తెల్లవారి మధునయ్య కాలు వాపు ఉండడంతో కుటుంబ సభ్యులు వెంటనే అతడిని కరీంనగర్ దవాఖానకు తరలించారు. అక్కడ వైద్యం చేయించిన అనంతరం పరిస్థితి విషమించడంతో డాక్టర్ల సలహా మేరకు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి చనిపోయాడు. మృతుడి కుమారుడు సతీశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మృత దేహంతో ఆందోళన

బండి మధునయ్య మృతదేహాన్ని కుటుంబ సభ్యులు ప్రభుత్వ పాఠశాలలో ఉంచి ఆందోళన చేపట్టారు. ఈ విషయమై తమకు న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. సంఘటనా స్థలానికి ఎంఈవో మహేశ్, ఎస్ఐ వెంకటేశ్ చేరుకొని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని చెప్పారు. మధునయ్య కుమారుడు సతీశ్‌కు పాఠశాలలో పార్ట్‌టైం స్వీపర్ గా అవకాశం కల్పించేందుకు అధికారులతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. అనంతరం మృత దేహాన్ని పోస్ట్ మార్టం కోసం పెద్దపల్లి కి తరలించారు.

రాస్తారోకో చేస్తున్న ముదిరాజ్ కులస్తులు

గుడి దాతల పేర్ల తొలగింపుపై ఆగ్రహం

- నిందితులను అరెస్టు చేయాలంటూ ధర్నా
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు

పెద్దపల్లి టౌన్, జనవరి30: పట్టణంలోని తెనుగువాడ పెద్దమ్మతల్లి గుడిలోకి ప్రవేశించి నిర్మాణ దాతలు కొలిపాక నర్సయ్య-శంకరమ్మల పేర్లు ధ్వంసం చేసిన భూతగడ్డ రాజుకుమార్, భూతగడ్డ నరేశ్‌ను అరెస్టు చేయాలని తెనుగువాడ ముదిరాజ్ కులస్తులు డిమాండ్ చేశారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి రాస్తారోకో చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కమాన్ వద్ద రాజీవ్ రహదారిపై దాదాపు వెయ్యి మంది మహిళలు పిల్లలు, పెద్దలతో కలిసి వచ్చి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా గంగుల సతీశ్, కొలిపాక కృష్ణ మాట్లాడారు. తమ ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి గుడిని నర్సయ్య-శంకరమ్మ రూ. 40లక్షలు వెచ్చించి నిర్మించారని తెలిపారు. ఎమ్మెల్యే విజయరమణారావు అనుచరుడు భూతగడ్డ సంపత్ ప్రోద్బలంతోనే భూతగడ్డ రాజుకుమార్, భూతగడ్డ నరేశ్ బుధవారం రాత్రి గుడిలోకి ప్రవేశించి కుర్చీలు, శిలాఫలకాలు ధ్వంసం చేశారన్నారు. గుడి పూజారిని సైతం నెట్టివేసి ఆలయంలోని వస్తువులను ధ్వంసం ధ్వంసం చేశారని ఆరోపించారు. నిందితులపై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణరావుకు బుధవారం రాత్రి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఎస్ఐ నిందితులను అరెస్టు చేయలేదన్నారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. నిందితులు రోడ్లపై తిరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వారిని అరెస్టు చేసే దాకా కదిలేది లేదని రాజీవ్ రహదారిపై బైఠాయించారు. సంఘటనా స్థలానికి సీఐ ప్రవీణ్‌కుమార్, ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్, ఏఎస్ఐ రామస్వామి మహిళలు, ముదిరాజ్ కులస్తులను శాంతిపజేసి, రాస్తారోకో విరమింపజేశారు.

దాడి చేయించడం సరికాదు

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ప్రధాన అనుచరుడు భూతగడ్డ సంపత్ ప్రోద్బలంతోనే రాజుకుమార్, నరేశ్ పెద్దమ్మతల్లి గుడిపై దాడి చేశారు. ఇలా దాడి చేయించడం సరికాదు. ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెదమ్మతల్లి గుడిపై దాడిచేసిన వ్యక్తులను కాపాడాలని చూడడం ఎమ్మెల్యేకు సరికాదు. నిర్మాణ దాతల పేర్లు ఇష్టం లేకుంటే సంఘంలో మాట్లాడాలి గాని, వారి పేర్లు తొలగించడం, శిలాఫలకాలు ధ్వంసం చేయడం ఏమిటి? గుడిపై దాడి చేసిన నిందితులకు ఎమ్మెల్యే అండగా నిలిచి ముదిరాజ్ కులస్తుల్లో ఉన్న అభిమానం కోల్పోయారు.

కొలిపాక కృష్ణ, తెనుగువాడ,పెద్దపల్లి

నిందితులను అరెస్టు చేయాలె

పెద్దమ్మతల్లి గుడి దాతల పేర్లు, గుడిలోని వస్తువులు, కుర్చీలు, శిలాఫలకాలు ధ్వంసం చేసిన నిందితులను అరెస్టు చేయాలి. కుల సంఘం బలోపేతానికి కృషి చేస్తున్న దాతపై ఆక్రోశం ఎందుకు? మీకు ఇష్టం లేకుంటే సంఘం దృష్టికి తీసుకెళ్లాలి. అంతేగాని ముదిరాజ్ కులస్తుల మనోభావాలను దెబ్బతీయాలని చూస్తే ఊరుకునేది లేదు. ఇప్పటికైన పోలీసులు నిందితులను అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలి. గుడిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

గంగుల సతీశ్, తెనుగువాడ, పెద్దపల్లి

స్థానిక ఎన్నికల కోసమే కాంగ్రెస్ ఆరాటం

రామగిరి, జనవరి 30: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ ఆరాటపడుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు కొండ లక్ష్మణ్ ఆరోపించారు. పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లను కొల్లగొట్టి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, రానున్న రోజుల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కళ్లబోలు మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారనీ, ఇప్పుడున్న మంత్రి వర్గంలోని మంత్రులకు స్పష్టత లేదనీ, ఏదో కాలయాపన చేసే పనిలో ఉన్నారన్నారు. గ్రామాల్లో అర్హులకు పథకాలు అందడం లేదని కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే పరిమితం అవుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద సుమారు 2 కోట్ల ఇండ్లు నిర్మించాలని భావించిందని, అందులో భాగంగానే రాష్ట్రాని 20 లక్షల ఇండ్లు మంజూరయ్యే అవకాశ